20వ పాఠం

# అల్లాహ్ తప్ప ఇతరుల శరణు కోరటం కూడా షిర్కే

పరమ ప్రభువు అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

**"కొందరు మనుషులు కొందరు జిన్నాతుల శరణు కోరేవారు. ఈ కారణంగా జిన్నాతుల పొగరు మరింత పెరిగిపోయింది."**

***(ఖుర్ఆన్ 72 : 6)***

## అల్లాహ్ శరణును మించినది లేదు

దైవప్రవక్త (సఅసం) ఈ విధంగా చెబుతుండగా తాను విన్నానని ఖౌలా బిన్తె హకీమ్ (ర.అన్హా) తెలియజేశారు: ఎవరయినా ఒక ప్రదేశంలోకి ప్రవేశించి, "అల్లాహ్ సృష్టించిన ప్రతి దాని కీడు నుండి నేను అల్లాహ్ యొక్క సంపూర్ణ వచనాల మూలముగా శరణు వేడుతున్నాను" ("అవూజు బి కలిమాతిల్లాహిత్తామ్మాతి మిన్ షర్రి మా ఖలఖ్") అని వేడుకున్నట్లయితే, వారు ఆ స్థలాన్ని వదలి వెళ్ళనంత వరకూ ఏదీ వారికెలాంటి హాని కల్గించజాలదు" (ముస్లిం)

## ఈ పాఠంలోని ప్రధానాంశాలు

- అల్లాహ్‌యేతరుల శరణు వేడటం అంటే దైవత్వంలో అల్లాహ్‌కు సహవర్తుల్ని (భాగస్వాముల్ని) కల్పించటమే (షిర్క్‌కు ఒడిగట్టడమే).
- 'అల్లాహ్ యొక్క సంపూర్ణ వచనాలు' 'సృష్టి' క్రిందికి రావు. ఒకవేళ అవి 'సృష్టి' అయివుంటే ప్రవక్త(స) వాటి మూలంగా వేడుకునేవారేకాదు. సృష్టిలో దేనినయినా శరణుకోరటమంటే షిర్క్‌కు పాల్పడటమే.
- ఏదైనా తప్పుడు విధానం ద్వారా ప్రాపంచిక జీవితంలో లబ్ది పొందటం లేదా చెడు నుంచి రక్షణ పొందేందుకు ప్రయత్నించటం షిర్క్ కాదులే అని అనుకోవటం కూడా పొరపాటే.
- దైవప్రవక్త (స) ప్రబోధించిన ఈ శరణు వచనాలు చాలా చిన్నవి అయినప్పటికీ భావం రీత్యా మహోన్నతమైనవి.

https://teluguislam.net